కర్నాటక ప్రభుత్వం

పసిడి తెలుగు

అభ్యాస సహిత పాఠ్యపుస్తకం

Text Cum Work Book

1

భాగం - 2

Part - 2

ఒకటవ తరగతి

First Standard

ప్రథమ భాష - తెలుగు

Telugu First Language

పరిష్కృత ప్రతి

(Revised)

NOT TO BE REPUBLISHED @KTBS

KARNATAKA TEXT BOOK SOCIETY(R)
6th Cross, Malleshwaram,
Bengaluru - 560 003.

P9B1V3

విషయ సూచిక

క్రమసంఖ్య	పాఠం పేరు	పుటసంఖ్య
14	ఆకాశం పడిపోయింది	1
15	హల్లులు ట – ణ	5
16	పిల్లలము	15
17	హల్లులు త – న	18
18	తోకలేని కోతి	28
19	హల్లులు ప – క్ష	33
20	చుక్కలలోకం	63
21	తలకట్టు – కొమ్ముదీర్ఘం (✓ – ూ)	67
22	విహారయాత్ర	79
23	వట్రసుడి – ఓత్వం (్ర – ో)	82
24	గణతంత్రదినోత్సవం	94
25	ఔత్వం – విసర్గ (ౌ – ః)	97
26	ధ్వనుల రాగాలు	102
27	పక్షి – పాము	109
28	పద సంపద	113

NOT TO BE REPUBLISHED @KTBS

పాఠం-14	ఆకాశం పడిపోయింది

T5C5G8

అనగనగా ఒక అడవి. అడవిలో కోడి నిదరపోతుండగా తాటిపండు కిందకు పడింది. వెంటనే కోడి "ఆకాశం పడిపోయింది." అని పరుగు తీసింది.



దారిలో బాతు కనబడింది.
కోడి బాతుతో
"ఆకాశం పడి పోయింది
రాజుకు చెపుదాం" పద అంది.

కోడి బాతు కలిసి నెమలిని చూశాయి. అవి నెమలితో "ఆకాశం పడిపోయింది" అని తెలిపాయి. నెమలి వాటితో పాటు పరుగు తీసింది.

సింహరాజుకు సంగతి తెలిపాయి సింహం విషయం తెలుసుకొని తాటి పండును చూసి " హ... హ..హ... ఇదేనా ఆకాశం పడిపోవడం" అంది.

తరువాత సింహరాజు వాటితో "ఆకాశం పడిపోలేదు. తాటిపండు పడింది"అని అంది.

@KTBS
NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి.

తాటిపండు, సంగతి, విషయం, అడవి

2. అర్థాలు.

సంగతి = విషయం; అడవి = వనం

3. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

1. కోడి ఎక్కడ నిదర పోయింది ?

   ....

2. ఆకాశం నుండి కిందకు ఏం పడిపోయింది ?

   ....

3. కోడికి దారిలో ఏ ఏ పక్షులు కలిశాయి ?

   ....

4. కోడి ఎవరికి విషయం తెలపాలని అంది ?

   ....

5. సింహం ఎలా నవ్వింది ?

   ....

©KTBS NOT TO BE REPUBLISHED

4. కింది ఖాళీలు నింపండి:

1. కోడి .... పడిపోయింది అని పరుగుతీసింది.
2. దారిలో .... కనబడింది.
3. కోడి, బాతు .... ని చూశాయి.
4. సింహరాజుకు...................... తెలిపాయి.

5. **సూచించినట్లు చెప్పండి.**

ఉదా: పంట – పంటలు

పడవ –

ఆట –

వంట –

పలక –

6. **కిందివాటి రుచులు చెప్పండి.**

ఉదా: మిఠాయి – తీపి

మిరప –

కాకర –

చింతకాయ –

7. **కింది పదాలను గబగబా పలకండి.**

తళతళ, బిలబిల, టకటక, సరసర

8. **కింది అక్షరాలు కలిపి, చదవండి.**



@KTBS
NOT TO BE REPUBLISHED

౯. కింది జంతువులు ఎలా అరుస్తాయో చెప్పండి:

ఉదా: కుక్క – భౌ..... భౌ.....

పిల్లి –

మేక –

ఆవు –

౧౦. చుక్కలు కలిపి, రంగులు వేయండి.



@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-15	హల్లులు ట-ణ

ట

పిల్లలం మేం పిల్లలం
ఆటలు ఎన్నో ఆడేస్తాం
పాటలు ఎన్నో పాడేస్తాం
ఆటపాటలే మాకు ఆనందం



టముకు

టమాట

1. కింది పదాలను పలకండి.

   వంట టక్కరి టపాకాయ పంట టంకం టపటప

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.



..........ముకు

..........మాట

@KTBS NOT TO BE REPUBLISHED

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఓ	ఓ	ఓ	ఓ	ఓ	ఓ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఠ

రవి పాఠశాలకు వెళ్ళాడు
బడిలో పాఠం చెప్పారు
రవి పాఠం గడగడ చదివాడు.







కంఠం   పాఠశాల

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

మఠం   పాఠం   కమఠం   హఠం   పీఠం   జఠరం

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.



పా.....శాల   కం................

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఠ	ఠ	ఠ	ఠ	ఠ	ఠ

@KTBS
NOT TO BE REPUBLISHED

డ

అమ్మ డబ్బాలో లడ్డు దాచింది
పాప డబ్బా అందుకో బోయింది
డబ్బా జారి పడింది
డబ డబ శబ్దం చేసింది

@KTBS
NOT TO BE REPUBLISHED



డమరుకం

డబ్బు

1. **కింది పదాలను పలకండి.**

డబ్బా పడవ తలగడ డప్పు మిడత డబడబ

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

..........బ్బా

............బ్బు

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి రాయండి.

డ	డ	డ	డ	డ	డ

@KTBS
NOT TO BE REPUBLISHED

ఢ



ఢంకా ఢమఢమ మోగింది
ఔట్లు ఢమఢమ పేలాయి



ఢంకా

గూఢచారి

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

ఢక్కా గాఢం ఢమఢమ ఢంకా నిగూఢం గూఢచారి

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**



.........ంకా

గూ........చారి

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఢ	ఢ	ఢ	ఢ	ఢ	ఢ

@KTBS
NOT TO BE REPUBLISHED

ణ

వేటగాడు బాణం తీశాడు

పిట్టకు బాణం గురిపెట్టాడు

చీమ వేటగాడిని కుట్టింది

బాణం గురి తప్పింది





బాణం వీణ

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

రణం లవణం గణగణ గణం కరుణ కణకణ

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.

...........ణ ....ణం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఐ	ఐ	ఐ	ఐ	ఐ	ఐ

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-16	పిల్లలము

U9P1L9



ఒకటవ తరగతి పిల్లలము
ఇపుడే బడిలో చేరాము
చిన్ని చిన్ని చేతులతో
అ ఆ ఇ ఈ దిద్దాము
ఉ ఊ ఋ ౠ చదివాము

ఒకటీ, రెండూ, మూడంటూ
వరుసగ వ్రేళ్ళను మడిచాము
ఒకటి, రెండూ, వరుసగనూ
అన్నీ కలిపితే పదియగును

© KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. గేయంలోని తర్వాత ఖాళీలను పూరించండి.

ఒకటవ తరగతి పిల్లలము

....

అ ఆ ఇ ఈ దిద్దాము

....

ఒకటీ, రెండూ, మూడంటూ

....

ఒకటి, రెండూ వరుసగనూ

....

2. కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి.

1. పిల్లలు ఎన్నో తరగతి ?

....

2. బడిలో ఎప్పుడు చేరారు ?

....

3. ఏమి దిద్దారు ?

....

4. ఏమి చదివారు ?

....

5. వ్రేళ్ళను ఎలా మడిచారు ?

....

6. ఏమి కలిపితే పది అవుతుంది ?

....

@KTBS NOT TO BE REPUBLISHED

౩. కింది జంట పదాలు చెప్పించండి.

అండ	–	దండ	ఇంపు	–	సొంపు
ఉప్పు	–	పప్పు	ఎండ	–	వాన
గడి	–	బిడి	తిక	–	మక
ఆట	–	పాట	ఈడు	–	జోడు
ఊరు	–	పేరు	కలసి	–	మెలసి
చిట	–	పట	పాపం	–	పుణ్యం

4. కింది గేయాలు రాగయుక్తంగా పాడించండి.

1. పాపా పాపా రావమ్మా
పలకా బలపం తేవమ్మా
అ ఆ ఇ ఈ రాయమ్మా
ఉ ఊ ఋ ౠ చదువమ్మా

2. ఒకటి రెండు ఒప్పుల కుప్ప
మూడు నాలుగు ముద్దుల గుమ్మ
అయిదు ఆరు అందాల భరిణ
ఏడు ఎనిమిది వయ్యారి భామ
తొమ్మిది పది బంగారు బొమ్మ

5. పిల్లలకు బాగా తెలిసిన బాల గేయాలు పాడించండి.

✤ ✤ ✤

© KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-17	హల్లులు త-న

త



తలపై తలపాగ ఉంది

తట్టలో తమలపాకులు ఉన్నాయి

నగలు తళతళ మెరిశాయి

తల

తబల

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

తడక తళతళ తలుపు తలపాగ తట్ట తండ్రి

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.

.........ల

...........బల

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

త	త	త	త	త	త

@KTBS
NOT TO BE REPUBLISHED

థ

ఊరి జనం చేరారు
రథం పై రామున్ని ఊరేగించారు
రథంపైన రాముడు
ఎంతో చక్కని దేవుడు

రథం పథం

1. కింది పదాలను పలకండి.

కథ మథనం పథకం గాథ మథనం శపథం

2. చిత్రాలను గుర్తించి. ఖాళీలో అక్షరం రాయండి.

ర......... ప.........

@KTBS NOT TO BE REPUBLISHED

అక్షరం పలుకుతూ; చుక్కలు కలపండి. రాయండి.

ఢ	ఢ	ఢ	ఢ	ఢ	ఢ

@KTBS
NOT TO BE REPUBLISHED

ద



ఏనుగు దంతం తెల్లన
భీముని చేతిలో గద
గురువుకు దండం పెడదాము



దండం

దంతాలు

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి:**

దయ దసరా దవనం దవడ దమయంతి దండం దండ

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**



..........డ ....ంతాలు

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ద	ద	ద	ద	ద	ద

@KTBS
NOT TO BE REPUBLISHED

ధ

రాముడు ధనువు ఎత్తాడు
రెండుగా ధనువును విరిచాడు
సీతమ్మను పెళ్ళాడాడు



ధరణి   ధనువు

1. కింది పదాలను పలకండి.

ధర ధనం సాధన రాధ గంధం ధనికుడు

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.



.........రణి   ....నుస్సు

@KTBS NOT TO BE REPUBLISHED

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ధ	ధ	ధ	ధ	ధ	ధ

@KTBS
NOT TO BE REPUBLISHED

న

నక్క ఆకలితో వుంది
నక్క ద్రాక్ష గుత్తులను చూసింది
నక్క తినాలని ఎగిరింది. అందలేదు
అందని ద్రాక్ష పుల్లన అనుకొని
నక్క వెళ్ళిపోయింది.

నగ

నక్క

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

నడక   నగరం   నత్త   నలక   నకనక   నంది

2. చిత్రాలను గుర్తించి. ఖాళీలో అక్షరం రాయండి.

........గ



.......క్క

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి, రాయండి.

వ	వ	వ	వ	వ	వ

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-18 | తోకలేని కోతి

తోకలేని ఒకటి అడవికి చేరింది. తనకు తోక లేదని చాలా బాధ పడింది. ఆ దారిన పోయే ని చూశాడు సంగతి అడిగాడు. ఒక ని చూసి అందులో మునుగు నీకు తోక పెరుగుతుంది అని తెలిపాడు. లో మునిగింది. వెంటనే దానికి మూడు మూరల తోక పెరిగింది.



NOT TO BE REPUBLISHED

దారిలో కి కనబడింది. ''ఏమే తోడేలా! నీ తోక పొడవా ? నాతోక పొడవా ?'' అని గేలి చేసింది. ను చూసి ''కొండంత ఏనుగుకు ఎలుకంత తోకా ?'' అని ఎగతాళి చేసింది.

కి ఎదురుపడింది. "నీకంటే నా తోక పొడవు, మహాలావు, ఇప్పుడు నేనే ఈ అడవికి రాజు" అని పొగరుగా అంది.

కి కోపం వచ్చింది. తోకను పట్టి తిప్పి విసిరింది. నేలమీద పడింది. తోక తెగింది. అహంకారం పనికిరాదని తెలుసుకుంది.

నీతి: అహంకారం ఎవరికీ పనికిరాదు.

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి.

ఋషి, గేలి, అడవి, సింహం, ఎగతాళి, బాధ, పొగరు, నది, ఏనుగు, అహంకారం.

2. అర్థాలు.

అహంకారం : గర్వం

గేలి : ఎగతాళి, ఆటపట్టించడం

పొగరు : గర్వం

3. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పించండి.

1. అడవికి ఏ కోతి చేరింది ?

....

2. కోతి ఎందుకు బాధ పడింది ?

....

©KTBS
NOT TO BE REPUBLISHED

3. తోక లేని కోతిని ఎవరు చూశారు ?

....

4. కోతికి నదిలో మునగగానే ఏమి మొలిచింది ?

....

5. కోతి తోడేలుతో ఏమంది ?

....

6. కోతి ఏనుగును ఏమని ఎగతాళి చేసింది ?

....

7. కోతి సింహంను ఏమని గేలి చేసింది ?

....

8. ఈ కథలోని నీతి ఏమిటి ?

....

4. కింది ఖాళీలు పూరించండి.

1. కోతి ______________ లో మునిగింది.

2. కోతికి ______________ మూడు మూరల తోక మొలిచింది.

3. కోతి మొదట ______________ ను గేలి చేసింది.

4. కోతిని ______________ చూశాడు.

5. ______________ పనికిరాదని తెలుసుకుంది.

©KTBS NOT TO BE REPUBLISHED

5. కింది పదాలను చదవండి:

1. శనగలో నగ
2. పలకలో కల
3. కలతలో లత
4. కడవలో వడ
5. పడగలో పగ
6. అరకలో అర

@KTBS
NOT TO BE REPUBLISHED

6. చెట్టు అకులలోని అక్షరాలను పదాలకు కలిపి చదవండి. రాయండి.

1. ....లక
2. ....డవ
3. ....ట
4. ....ంచం
5. ....డప
6. ....టం



7. కింది పదాలను గబగబా చదవండి.

దడ దడ,

సక సక,

పక పక,

దంతం పంతం

ఈ పలక అమల పలక

ఈ దండ వసంత దండ

౮. జతపరచి రాయండి.

'అ'	'ఆ'
1. ఆట	ఈదడం
2. పంట	నడపడం
3. పడవ	పండడం
4. ఈత	ఆడడం

౯. సూచించినట్లు చెప్పండి.

ఉదా: విసురు - విసిరింది.

1. మునుగు -
2. కలుగు -
3. చూచు -
4. మొలుచు -

౧౦. ఈ పాఠంలోని పాత్రలు అభినయం చేయించండి.

✤ ✤ ✤

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-19	హల్లులు ప-క్ష

ప

పండు పండు ఏమి పండు
చిలక కొట్టిన జామ పండు
పండు పండు ఏమి పండు
తియ్య తియ్యని అరటి పండు



పలక



పడవ

@KTBS
NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

   పది   పడగ   పటం   పడక   పంచాంగం   పంటచేను

2. చిత్రాలను గుర్తించి. ఖాళీలో అక్షరం రాయండి.

...........టం   ....ంట చేను

అక్షరం పలుకుతూ; చుక్కలు కలపండి. రాయండి.

ప	ప	ప	ప	ప	ప

@KTBS
NOT TO BE REPUBLISHED

ఫ

కోతులు సీతాఫలాల తోటను చూశాయి
సీతాఫలాలను సంతోషంగా తిన్నాయి
తోటమాలి కోతులను తరిమాడు
ఫలాలు విడిచి కోతులు పారిపోయాయి.



ఫలం



ఫణి

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి:

ఫలకం సఫలం ఫకీరు ఫలితం ఫణిధరుడు ఫక్కీ

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.



..........తాఫలం



...........ణి

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ఘ	ఘ	ఘ	ఘ	ఘ	ఘ

@KTBS
NOT TO BE REPUBLISHED

బ

బడాయి బంతికి
బలపంతో లడాయి
బంతి నీటిలో తేలగలనని
బలపం నీటిలో తేలలేదని







బంతి   బడి

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

బలపం   బల్లి   బరువు   బంతిపూలు   బండి   బంగారం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**



...........ంతి   ....ల్లి

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

బ	బ	బ	బ	బ	బ

@KTBS
NOT TO BE REPUBLISHED

భ

గుడిలో భజన చేయాలి

భక్తితో దేవుని కొలవాలి

భవనం

భటుడు

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

భయం భవాని భగభగ భక్తి భజన భరతుడు

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

.............వనం ....టుడు

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

భ	భ	భ	భ	భ	భ

@KTBS
NOT TO BE REPUBLISHED

మ

మల్లెపూవు తెల్లన
మందారం ఎఱ్ఱన
మరువం పచ్చన



మందారం మంచం

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

మడి మమత మందిరం మల్లె మనిషి మకరం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

తా........ర ....ంట

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

మ	మ	మ	మ	మ	మ

@KTBS
NOT TO BE REPUBLISHED

య

రాము సంతకు వెళ్ళాడు
సంతలో బీరకాయ
వంకాయ, బెండకాయ, కాకరకాయ
మిరపకాయ, నిమ్మకాయలు కొన్నాడు

@KTBS
NOT TO BE REPUBLISHED

యముడు **యజ్ఞం**

1. **కింది పదాలను పలకండి.**

మాయ పాయసం యమ వంకాయ ఊరగాయ యంత్రం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

............ముడు ....జ్ఞం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

య	య	య	య	య	య

@KTBS
NOT TO BE REPUBLISHED

ర

రజని, రమ రంగులు తెచ్చారు,
అందమైన బొమ్మలు గీసారు.
బొమ్మలకు రంగులు వేశారు



రంపం   పార

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

రమ   రచన   రచ్చబండ   రసం   రతనాలు రంగం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

.........ంపం   పా..........

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ర	ర	ర	ర	ర	ర

@KTBS
NOT TO BE REPUBLISHED

ల

బాలలు పాఠశాలకు వచ్చారు.
పలక బలపం పట్టారు
చదువులు చక్కగ చదివారు.

లత లవంగం

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

లలిత లవంగం లత లక్షణం లవణము లంక

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి:**

..........త ....వంగం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ల	ల	ల	ల	ల	ల

@KTBS
NOT TO BE REPUBLISHED

వ



వేటగాడు వల పన్నాడు

సింహం వలలో పడింది.

ఎలుక వలను కొరికింది.

సింహం వలనుండి బయటపడింది.



వంకాయ వల

@KTBS
NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

వరికుప్ప వరి వడ వలవల వంద వంతెన

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**





...........ంకాయ ....ల

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

వ	వ	వ	వ	వ	వ

@KTBS
NOT TO BE REPUBLISHED

శ

భం భం శంఖం ఊదారు
శంకరునికి పూజలు చేశారు
కోరిన వరములు పొందారు.

శరం   శంఖం

@KTBS
NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

శరీరం   శతకం   శనగలు   దోశ   దిశ   దేశం

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.

...........రం   ....ంఖం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

శ	శ	శ	శ	శ	శ

@KTBS
NOT TO BE REPUBLISHED

ష

రవి పులివేషం వేశాడు

జనం వేషం తమాషగా చూశారు

ఎంతో సంతోషించారు

మేషం వేషం

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

షరతు షరాయి ఔషధం ఉష భాష పులివేషం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

మే..........ం వే............ం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ష	ష	ష	ష	ష	ష

@KTBS
NOT TO BE REPUBLISHED

స

నాన్న సంచితో సంతకు వెళ్ళాడు
సరుకులు చాలా కొన్నాడు
సంచిలో సరుకులు వేశాడు
సర సర ఇంటికి చేరాడు

సబ్బు సన్నాయి

@KTBS NOT TO BE REPUBLISHED

1. కింది పదాలను పలకండి.

సగం సంబరం సంత సరం సలసల సంచి

2. చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.

..........బ్బు ....ంత

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ప	ప	ప	ప	ప	ప

@KTBS
NOT TO BE REPUBLISHED

హ

సింహం ఆకలితో ఉంది
హరిణిని చూసింది
చంపి తినబోయింది
హరిణి చెంగు చెంగున పారిపోయింది



హంస హలం

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి.**

హరిణం హరి హయం హరితం ఊహ దాహం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**



..........ంస ....లం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

హా	హా	హా	హా	హా	హా

@KTBS
NOT TO BE REPUBLISHED

ళ



గుళ్ళో దేవుని పెళ్ళి చేశారు
సన్నాయి మేళం ఊదారు
నగలు ఎన్నో వేశారు
నగలు తళతళ మెరిశాయి

తాళం



గంగాళం

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలను పలకండి:**

ఊళ   మేళం   దళసరి   కళ   గళం   తళతళ

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

తా...........ం

గంగా...........ం

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

ళ	ళ	ళ	ళ	ళ	ళ

@KTBS
NOT TO BE REPUBLISHED

క్ష

క్ష

రక్షక భటుడు ప్రజలను రక్షించును.

మనం అక్షరాలు రాస్తాం



అక్షరం

రక్షక భటుడు

@KTBS NOT TO BE REPUBLISHED

1. **కింది పదాలనుపలకండి.**

   లక్ష రక్షణ లక్షణం కక్ష భక్షణ క్షవరం

2. **చిత్రాలను గుర్తించి, ఖాళీలో అక్షరం రాయండి.**

అ.......రం



ర......క భటుడు

అక్షరం పలుకుతూ చుక్కలు కలపండి. రాయండి.

క్ష	క్ష	క్ష	క్ష	క్ష	క్ష

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-20	చుక్కల లోకం

M8L1E6

పిల్లల్లారా రారండి
రెక్కల గుర్రం ఎక్కండి
చుక్కల లోకం తిరిగొద్దాం
వింతలు ఎన్నో చూసొద్దాం

జాబిలి పైన విహరిద్దాం
కబుర్లు ఎన్నో చెప్పొద్దాం
నీలి మబ్బులు తాకొద్దాం
వర్షాలెన్నో కురిపిద్దాం

తారకలెన్నో లెక్కేద్దాం
ఇంద్రధనుస్సు పై ఊగేద్దాం
రంగులు ఎన్నో తెచ్చేద్దాం
అందరికీ మనం పంచేద్దాం

©KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలకండి.

రెక్కల గుర్రం, లోకం, వింతలు, జాబిలి, కబుర్లు, నీలిమబ్బులు, వర్షం, తారకలు, ఇంద్రధనుస్సు, రంగులు, చుక్కలు, విహరిద్దాం

2. అర్థాలు:

లోకం = ప్రపంచం, వింత = కొత్త, ఆశ్చర్యం; జాబిలి = చందమామ, తారకలు = చుక్కలు, నక్షత్రాలు; నీలిమబ్బులు = మేఘాలు, వర్షం = వాన, విహరించుట = ఉల్లాసంగా తిరగడం.

3. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

1. పిల్లలు ఏ గుర్రం ఎక్కారు ?
2. ఏ లోకంలో తిరిగారు ?
3. కబుర్లు ఎవరితో చెప్పారు ?
4. పిల్లలు వేటిని లెక్క పెట్టారు ?
5. రంగులు దేనినుండి తెచ్చారు ?
6. పిల్లలు ఏమేమి చూశారు ?

© KTBS NOT TO BE REPUBLISHED

4. కింది ఖాళీలు నింపండి.

1. వింతలు .... చూసొద్దాం.
2. జాబిలి .... విహరిద్దాం.
3. నీలి .... తాకొద్దాం.
4. ఇంద్రధనుస్సు పై ....

5. తర్వాత పాదం చెప్పండి

పిల్లల్లారా రారండి

....

చుక్కల లోకం తిరిగొద్దాం

....

౬. **తేడాలను గుర్తించి పదాలు పలకండి.**

1. కరం – ఖరం
2. జలం – గళం
3. చీమ – సీమ
4. శరం – సరం
5. ఉష – బస

7. **కింది గేయాన్ని అభినయంతో పాడండి.**

టపటప చినుకులు కురిశాయి
బిలబిల పిల్లలు వచ్చారు
గిరగిర చుట్టూ తిరిగారు
చకచక ఆటకు ఉరికారు

టకటక పడవలు చేశారు
బిరబిర నీటిలో వదిలారు
జలజల నీరు పారింది
కిలకిల పిల్లలు నవ్వారు

@KTBS
E REPUBLISHED

౮. కింది ప్రాస పదాలు పలకండి.

కలకల	వలవల
కిలకిల	కళకళ
తళతళ	మిలమిల
టపటప	బిలబిల
సలసల	జలజల
సరసర	చకచక

౯. చుక్కలు కలపండి.





@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-21	తలకట్టు - కొమ్ముదీర్ఘం (✓ -ా)

Q7R8K5

జడ



వల

1. కింది పదాలను పలకండి.

తల కమల చదరం గద అరక నగరం

2. అక్షరాలను గుర్తించి పలకండి.

✓	✓	✓	✓
క	డ	బ	వ
గ	త	మ	శ
చ	ద	య	ష
జ	న	ర	స
ట	ప	ల	హ

3. కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.



....

....



....

@KTBS NOT TO BE REPUBLISHED

4. **అక్షరాలను కలిపి పదాలు రాయండి.**

ప	నస	....	క	డవ	....
	డవ	....		మల	....
	డక	....		లప	....
	డగ	....		మలం	....

5. **గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.**

డ	త	ల
క	ప	చ
ర	వ	గ

1. ________
2. ________
3. ________

6. **వాక్యాలు చదవండి; రాయండి.**

ఈ పలక లత పలక.

మనం ఆడగలం.

జలజ జడ అందం.

ఊయల ఊగడం ఆనందం.

✤ ✤ ✤

©KTBS
NOT TO BE REPUBLISHED

దీర్ఘం 'ా'





కాయ **తామర**

1. కింది పదాలను పలకండి.

పావ కాకర జామ వానన సింగారం బంగారం

2. అక్షరాలకు 'ా' దీర్ఘం చేర్చి పలకండి, రాయండి.

✓	ా	✓	ా	✓	ా	✓	ా
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.

....

@KTBS NOT TO BE REPUBLISHED

4. కింది అక్షరాలను కలిపి పదాలు రాయండి.

కా → య	....	జా → మ	....
కా → లం	....	జా → డ	....
కా → డ	....	జా → న	....
కా → కర	....	జా → తర	....

5. కింది పదాలలో మొదటి అక్షరానికి దీర్ఘం ' ా ' చేర్చి రాయండి.

1. కలం, ____ లం   3. జమ, ____ మ
2. వరం, ____ రం   4. పగ, ____ గ

6. కింది వాక్యాలు చదవండి; రాయండి.

ఆట కావాలా ? పాట కావాలా ?

సరదా సరదా జాతర.

మనం వాన పాట పాడుదాం.

✤ ✤ ✤

@KTBS NOT TO BE REPUBLISHED

గుడి " ి "

జింక



విమానం

1. కింది పదాలను పలకండి.

గిలక మిరియం చలి మిరప పిడికిలి బండి

2. కింది అక్షరాలకు " ి " గుడి చేర్చి. పలకండి. రాయండి.

✓	ి	✓	ి	✓	ి	✓	ి
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.





....

©KTBS NOT TO BE REPUBLISHED

4. ‘ ి ’ గుడి ఉన్న అక్షరం చుట్టూ గీత గీయండి.

1. పిడక 2. తిలకం 3. మిడత

4. రవి 5. కాగితం 6. మనిషి

5. కింది పదాలు కలిపి, చదవండి, రాయండి.

1. లత ఎగిరింది	1. ....
2. పాప ఆడింది	2. ....
3. కాయ కాసింది	3. ....
4. చిలుక పలికింది	4. ....

6. కింది బొమ్మలు చూసి; వాక్యాలు రాయండి.

కాయ తింటాం ....

కాయ కారం ....



ఎగిరింది ....

@KTBS NOT TO BE REPUBLISHED

గుడి దీర్ఘం ‘ ీ ’



బీరకాయ **చీమ**

1. **కింది పదాలను పలకండి.**

చీర మీగడ కీటకం వీణ తీరం దీపావళి

2. **కింది అక్షరాలకు ‘ ీ ’ గుడి దీర్ఘం చేర్చి పలకండి. రాయండి.**

✓	ీ	✓	ీ	✓	ీ	✓	ీ
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. **కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.**



....

@KTBS NOT TO BE REPUBLISHED

4. **కింది అక్షరాలు కలిపి పదాలు రాయండి.**

చీ	→ ర	....	పీ	→ ట	....
	→ మ	....		→ క	....
	→ డ	....		→ పా	....
	→ కటి	....		→ పీ	....

5. **కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.**

సీ	సా	పీ	ట
త	చీ	క	టి
బీ	మ	దీ	పం
ర	మా	గ	డ

1. ....
2. ....
3. ....
4. ....

6. **కింది వాక్యాలు చదవండి. రాయండి.**

లారీ కింద చీమ నలిగింది.

ఈ సీసా పాలసీసా.

బీర తీగ మీద కాకి వాలింది.

✤ ✤ ✤

©KTBS NOT TO BE REPUBLISHED

కొమ్ము "ు"

కుండ **పులి**

1. **కింది పదాలను పలకండి.**

ఆవు బుడగ పావురం గుండు తుపాకి కుడుములు

2. **కింది అక్షరాలకు కొమ్ము "ు" చేర్చి పలకండి. రాయండి.**

✓	ు	✓	ు	✓	ు	✓	ు
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. **కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.**



....

NOT TO BE REPUBLISHED @KTBS

4. **కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.**

	గు	
బ	రు	వు
	వు	

1...............

2...............

	పు	
బ	లు	పు
	పు	

1.................

2.................

5. **కింది జంతువులు; పక్షులు వేరు చేసి రాయండి.**

ఆవు పావురం కాకి చిలుక

పులి ఏనుగు బాతు జింక

జంతువులు	పక్షులు

©KTBS
NOT TO BE REPUBLISHED

6. **కింది సరియైన పదంతో ఖాళీలను పూరించండి.**

(పులుపు, ఎరుపు, నలుపు, గులాబీ)

1. మందారం రంగు ....
2. చింతకాయ ....
4. కాటుక రంగు ....

✤ ✤ ✤

కొమ్ము ధీర్ఘం 'ూ'

పూవు　　　　　　కూజా

1. కింది పదాలను పలకండి.

దూడ　రూపాయి　పూరిపాక　భూమి　కూతురు　మూషికం

2. కింది అక్షరాలకు కొమ్ము పర్ఘం "ూ" చేర్చి పలకండి, రాయండి.

✓	ూ	✓	ూ	✓	ూ	✓	ూ
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. కింది బొమ్మలు చూసి, పేరు రాయండి.





……………… ……………… ………………

NOT TO BE REPUBLISHED @KTBS

4. **కింది ఖాళీలలో మూ అక్షరం రాసి. పదాలు చదవండి.**

1. .... డు   2. .... ర

3. .... ల   4. .... షికం

5. **కింది గీత గీసిన అక్షరానికి "ా" చేర్చి పదాలు పదపండి.**

1. <u>త</u> నీగ   2. <u>బ</u> ర   3. <u>క</u> తురు

4. <u>ప</u> జారి   5. <u>ర</u> పాయి   6. <u>గ</u> డు .

6. **కింది వాక్యాలు చదవండి. రాయండి.**

ఆకు కూరలు తినాలి.

మా ఊరు గూడూరు.

బంతి పూలు పూశాయి.

@KTBS
NOT TO BE REPUBLISHED

✤ ✤ ✤

పాఠం-22 విహారయాత్ర

P6Y3F9

-జి. సుమలత ఆర్. రెడ్డి

ఒక అడవిలో కోతి, కుందేలు, ఉడుత, ఎలుక, ఎలుగుబంటి మిత్రులు ఉండేవి. ఒక రోజు ఈ ఐదుగురు మిత్రులూ కలిసి, విహారయాత్రకు వెళ్ళాయి. అక్కడ అవి దాగుడుమూతలు, దొంగా పోలీస్ ఆటలు ఆడాయి. బాగా అలసిపోయేదాక ఆడాక, ఆకలి అవుతోంది ఏమైనా తిందామా అని అంది కోతి. వెంటనే కుందేలు క్యారెట్, ఎలుగుబంటి పనసపండు, ఎలుక కీరదోసకాయ, ఉడుత దానిమ్మపండు, కోతి అరటిపండు తెచ్చాయి, ఇలా ఒక్కొక్కటి ఒక్కొక్క ఆహారం తీసుకొచ్చి వాటిని శుభ్రం చేసి, అన్నింటినీ ముక్కలు ముక్కలుగా కోసి, కలిపి తిన్నాయి.

తిన్న తరువాత ఎలుగుబంటి మిత్రులను ఉద్దేశించి, నేను ఇలాంటిది ముసుపెన్నడూ తినలేదు. దీనినేమంటారని అడిగింది. ఉడుత ఉత్సాహంగా తన తోక పైకెత్తి "మనం దీనిని అద్భుత మిశ్రమం అందాం"! అంది. కోతి సలాడ్ అందాం! అంది. ఎలుకకు ఏం చెప్పాలో తోచక, నేను రోజూ సలాడ్ తింటాను. నేను బలంగా పెరగాలంటూ ఎగిరి గంతేసింది.

NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది పదాలు పలికించండి

మిత్రులు	ఆటలు	ఆకలి	ఆహారం	శుభ్రం	ముక్కలు
ఉత్సాహం	మిశ్రమం	సలాడ్	బలం	అడవి	కోతి
కుందేలు	ఉడుత	ఎలుక	ఎలుగుబంటి		

2. కింది ప్రశ్నలకు సమాధానాలు చెప్పించండి.

1. అడవిలో ఎవరెవరు మిత్రులు ఉండేవారు ?

....

2. మిత్రులు ఏఏ ఆటలు ఆడారు ?

....

3. కుందేలు ఏమి తెచ్చింది ?

....

4. ఆహారం తీసుకొచ్చి వాటిని ఏమి చేశాయి ?

....

5. తిన్న తరువాత ఎలుగుబంటి ఏమంది ?

....

6. ఉడుత ఉత్సాహంగా ఏమంది ?

....

7. కోతి మిశ్రమాన్ని ఏమని అంది ?

....

NOT TO BE REPUBLISHED @KTBS

8. ఎలుక ఎందుకు ఎగిరి గంతేసింది ?

....

౩. కింది వాటికి అవును/కాదు చెప్పించండి.

మాదరి: ఎలుక సొరకాయ తెచ్చింది...... అవును

1. కోతి పనసపండు తెచ్చింది.
2. ఆహారం శుభ్రం చేయకుండా తిన్నాయి.
3. ఉడుత దీనిని అద్భుత మిశ్రమం అందాం! అంది.
4. కోతి " సలాడ్ " అందాం అంది.
5. ఎలుక తాను బలంగా పెరగకూడదు అంది.

౪. కింది పదాలను స్పష్టంగా ఉచ్చరింపజేయండి.

ఖరం	ఘనం	ఋణం	పునః	ఛాయ
భగ	ధరణి	శంఖం	ఢంకా	ఫంకా

౫. పిల్లలనే జంతువులు పాత్రలుగా అభినయింపజేసి, చిరు కథలు చెప్పించండి.

✤ ✤ ✤

©KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-23	వట్రసుడి - 'ృ'

గృహం



వృషభం

1. **కింది పదాలను పలకండి.**

కృషి బృందం హృదయం వృక్షం మృగం బృందావనం

2. **కింది అక్షరాలకు 'ృ' వట్రసుడి చేర్చి పలకండి. రాయండి.**

✓	ృ	✓	ృ	✓	ృ	✓	ృ
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. **కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.**

	బృ	
వృ	ం	దం
	దం	

1. ______
2. ______

	మృ	
శృం	గ	ము
	ము	

1. ______
2. ______

©KTBS NOT TO BE REPUBLISHED

4. **గీత గీసిన అక్షరాలకు 'ృ' వట్రసుడి చేర్చి రాయండి.**

1. క ప　2. మ గం　3. హ దయం　4. బ ందం.

5. **కింది అక్షరం ఖాళీలో 'కృ' రాసి, చెప్పించండి.**

1........ ప　2. .... షి　3. .... తి　4. .... షీవలుడు

6. **కింది వాక్యాలు చదవండి. రాయండి.**

దేవుని కృప కావాలి.

వృక్షాలు పెంచండి.

హృదయం అంటే గుండె.

✤ ✤ ✤

@KTBS
NOT TO BE REPUBLISHED

ఎత్వం '' ె ''

బెండకాయ

నెమలి

1. కింది పదాలను పలకండి.

గెల పెదవులు రెండు చెరుకు రెపరెప టెంకాయ

2. కింది అక్షరాలకు ఎత్వం 'ా' చేర్చి పలకండి. రాయండి.

✓	ా	✓	ా	✓	ా	✓	ా
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.



....

@KTBS NOT TO BE REPUBLISHED

4. కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

	పె		1. ____			వె		2. ____
మె	రు	పు			గె	లు	పు	
	గు		1. ____			గు		2. ____

5. కింద గీత గీసిన అక్షరానికి 'ా' చేర్చి రాయండి.

1. ప_దవి ____ 2. త లుపు ____ 3. వ ల ____

4. చ లి ____ 5. మ రుపు ____ 6. బ ండ ____

6. కింది వాక్యాలు చదవండి రాయండి.

1. అందంగా ఉంటుంది. ....

2.  రెపరెప లాడింది. ....

3. తియ్యగా ఉంటుంది. ....

✣ ✣ ✣

@KTBS
NOT TO BE REPUBLISHED

ఏత్వం ‘ ే ’



తేలు **మేక**

1. **కింది పదాలను పలకండి.**

గేదె చేమంతి తేనెటీగ డేగ నేరేడు మేనమామ

2. **కింది అక్షరాలకు ‘ ే ’ ఏత్వం చేర్చి పలకండి. రాయండి.**

✓	ే	✓	ే	✓	ే	✓	ే
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. **కింది బొమ్మలు చూసి పేర్లు రాయండి.**





....

@KTBS NOT TO BE REPUBLISHED

4. **కింది అక్షరాలను కలిపి, పేర్లు రాయండి.**

వే	రు	....	తే	రు	....
	ప	....		నె	....
	ట	....		ట	....
	షం	....		జం	....

5. కింది ఖాళీలలో ‘ పే ’ అక్షరాన్ని రాసి, పదాలు చదవండి.

1. _____ రూరు. 2. _____ లాలు. 3. _____ రు.

4. _____ ద 5. _____ డ 6. _____ ట.

6. **కింది వాక్యాలు చదవండి. రాయండి.**

1. ఆకులు తింటుది. ....

2. చెరువులో  ఉంటాయి. ....

3. పసుపు రంగులో ఉంటుంది. ....

✤ ✤ ✤

@KTBS NOT TO BE REPUBLISHED

ఐత్వం ‘ ై ’





రైలు **సైకిలు**

1. **కింది పదాలను పలకండి.**

పైరు మైసూరు మైలురాయి మైకు రైతులు కైకలూరు

2. **కింది అక్షరాలకు ఐత్వం‘ ై ’ చేర్చి పలకండి, రాయండి.**

✓	ై	✓	ై	✓	ై	✓	ై
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.



....

@KTBS NOT TO BE REPUBLISHED

4. **కింది అక్షరాలు కలిపి, పదాలు రాయండి.**

మై — దా ....
మై — కు ....
మై — నం ....
మై — లు ....

పై — రు ....
పై — ట ....
పై — పు ....
పై — కం ....

5. **కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.**

పై	రు
కం	డి

....
....
....

మై	కు
నం	దా

....
....
....

@KTBS NOT TO BE REPUBLISHED

6. **కింది వాక్యాలు చదవండి, రాయండి.**

1. టైరు పగిలింది. ....
2. కూత వినబడింది. ....
3. పైరు నాటు చున్నది ....

ఒత్వం ‘ ొ ’



కొంగ **గొడుగు**

1. **కింది పదాలను పలకండి.**

పొలం కొలను కొడవలి దొంగ గొలుసు సొరకాయ.

2. **కింది అక్షరాలకు ఒత్వం‘ ొ ’ చేర్చి పలకండి. రాయండి.**

✓	ొ	✓	ొ	✓	ొ	✓	ొ
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. **కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.**





....

@KTBS NOT TO BE REPUBLISHED

4. కింది అక్షరాలు కలిపి, పదాలు రాయండి.

కొ	ంగ	....	పొ	గ	....
	ండ	....		ద	....
	డుకు	....		ర	....
	లను	....		లం	....

5. కింది గళ్ళలోని అక్షరాలతో పదాలు రాయండి.

	కొ	
గొ	డు	గు
	కు	

....
....
....

	గొ	
పొ	లు	సు
	సు	

....
....
....

@KTBS
NOT TO BE REPUBLISHED

6. కింది వాక్యాలు చదవండి. రాయండి.

1. చేపలు తింటుంది. ....

2.  ఆట ఆడుదాం. ....

3. వానాకాలం కావాలి. ....

ఓత్వం ' ో '



కోడి **డోలు**

1. **కింది పదాలను పలకండి.**

కోతి గోంగూర జోలపాట తోక తోడేలు సోమవారం

2. **కింది అక్షరాలకు ఓత్వం ' ో ' చేర్చి పలకండి. రాయండి.**

✓	ో	✓	ో	✓	ో	✓	ో
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. **కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.**

....

@KTBS NOT TO BE REPUBLISHED

4. **అక్షరాలు కలిపి, పదాలు రాయండి.**

జో — ల ______
జో — రు ______
జో — డు ______
జో — లి ______

కో — డి ______
కో — తి ______
కో — ట ______
కో — న ______

5. **'గో' అక్షరంతో ఖాళీలను నింపండి.**

1. ______ రు 2. ______ పి 3. ______ డ
4. ______ పురం 5. ______ ంగూర 6. ______ రువంక

6. **కింది వాక్యాలు చదవండి. రాయండి.**

1. తోక ఎంత పొడవు ? ....

2. గోడ మీద ఉంది. ....

3. కోతి తలపై  ఉంది. ....

@KTBS
NOT TO BE REPUBLISHED

పాఠం-24	గణతంత్ర దినోత్సవం

R2J2L5



ఆ రోజు జనవరి 26వ తేది. ఆరోజే గణతంత్ర దినోత్సవం.

ఇది ఒక జాతీయ పండుగ

పిల్లలందరూ పాఠశాల ఆవరణంలో ఆనందంగా ఉన్నారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేయడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఆ ఊరి పెద్ద అతిథిగా వచ్చారు. ఆనాటి సభ ప్రారంభమైంది. జెండాను ఎగురవేశారు. ఫాతిమా, మేరి, లత, వందేమాతరం గీతం పాడారు.

అందరికీ మిఠాయిలు పంచారు. ఉపాధ్యాయులు మంచి మాటలు చెప్పారు. చప్పట్లతో సభ ముగిసింది.

@KTBS NOT TO BE REPUBLISHED

అభ్యాసాలు

1. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి, రాయండి.

1. పిల్లలందరూ ఎక్కడ ఉన్నారు ?

   ....

2. ఎవరు అతిథిగా వచ్చారు ?

   ....

3. వందేమాతరం గీతాన్ని ఎవరెవరు పాడారు ?

   ....

4. గణతంత్ర దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటాం ?

   ....

2. కింది వాటికి అవును / కాదు చెప్పండి. రాయండి.

1. గణతంత్ర దినోత్సవం ఒక జాతీయ పండుగ.
2. ఫాతిమా జెండాను ఎగుర వేసింది.
3. ఆ ఊరి పెద్ద అతిథిగా వచ్చారు.
4. అందరికీ పుస్తకాలు పంచారు.

3. కింది ఖాళీలను నింపండి.

1. పిల్లలందరూ .... ఆవరణంలో ఉన్నారు.
2. జాతీయ .... ఎగురవేశారు.
3. అందరికీ .... పంచారు.
4. ఉపాధ్యాయులు .... మాటలు చెప్పారు.

4. పదాలు ఉన్న అట్టను కలిపి వాక్యాన్ని రాయండి.

మాదరి:

1. [జాతీయ పండుగ] [ఒక] [ఇది] <u>ఇది ఒక జాతీయ పండుగ</u>
2. [దేశం] [మనది] [భారత] ____________________
3. [పాడారు] [అందరూ] [కలసి] ____________________
4. [చెప్పారు] [మాటలు] [మంచి] ____________________

5. కింది పదాలను చదవండి.

పాట	–	పాటలు
పండుగ	–	పండుగలు
మిఠాయి	–	మిఠాయిలు
సభ	–	సభలు

@KTBS NOT TO BE REPUBLISHED

౬. కింది పదాలలోని మొదటి అక్షరానికి ‘ా’ చేర్చి రాయండి.

1. నటి ____________ 2. సరం ____________

3. రమ ____________ 4. పదం ____________

7. పిల్లలూ కింది చదరాలకు మీకు తెలిసిన రంగులు వేయండి.

౮. మన జెండాకు రంగులు వేయండి.



@KTBS NOT TO BE REPUBLISHED

౯. ఉపాధ్యాయులుకు సూచన:- పిల్లలకు ఇతర జాతీయ పండుగల గురించి తెల్పండి.

✤ ✤ ✤

పాఠం-25 | ఔత్వం - విసర్గం (ౌ - ః)

U1P9S4

గౌను



నౌక

1. కింది పదాలను పలకండి.

గౌరి పౌరుడు గౌను రౌతు నౌకరు చౌకబేరం

2. కింది అక్షరాలకు ఔత్వం 'ౌ' చేర్చి పలకండి. రాయండి.

✓	ౌ	✓	ౌ	✓	ౌ	✓	ౌ
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.





....

@KTBS NOT TO BE REPUBLISHED

4. కింది అక్షరాలను కలిపి పదాలు రాయండి.



5. 'పౌ' అక్షరాన్ని ఖాళీలో రాయండి.

1. __ రుడు 2. __ రుషం 3. __ డరు

6. కింది వాక్యాలు చదవండి. రాయండి.

1. గౌరి గౌను వేసుకుంది.
2. గౌరి పౌడరు కొనింది.
3. నేటి బాలలే రేపటి పౌరులు.

✤ ✤ ✤

@KTBS
NOT TO BE REPUBLISHED

సున్న 'ం'

బాణం **సింహం**

1. **కింది పదాలను పలకండి.**

బంతి సింహం సీతాఫలం కంకి పందిరి ఎలుగుబంటి

2. **కింది అక్షరాలకు సున్న 'ం' చేర్చి పలకండి. రాయండి.**

✓	ం	✓	ం	✓	ం	✓	ం
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. **కింది బొమ్మలు చూసి, పేర్లు రాయండి.**





_____________ _____________ _____________

@KTBS NOT TO BE REPUBLISHED

4. **కింది అక్షరాలను కలిపి పదాలు రాయండి.**

వ		....	కల	
కొ	ంగ	....	ఫల	ం
దొ		....	వన	
బె		....	జల	

5. **కింది ఖాళీలలో 'ం' సున్న రాసి చదవండి. రాయండి.**

1. బ__తి పూలు 2. క__కి 3. హ__స

4. అక్షర__ 5. జి__క 6. ఒ__టె

@KTBS
NOT TO BE REPUBLISHED

6. **కింది వాక్యాలు చదవండి. రాయండి.**

1. జంతువులకు రాజు ______________

2. బడిలో మోగింది. ______________

3. గంపలో  ఉంది. ______________

4. ఇంటికి వేశారు. ______________

విసర్గ 'ః'

1. **కింది పదాలను పలకండి.**

   దుఃఖం అంతఃపురం తపఃఫలం

2. **కింది అక్షరాలకు విసర్గ 'ః' చేర్చి రాయండి.**

✓	ః	✓	ః	✓	ః	✓	ః
క		డ		బ		వ	
గ		త		మ		శ	
చ		ద		య		ష	
జ		న		ర		స	
ట		ప		ల		హ	

3. **కింది వాక్యాలు చదవండి.**

   1. ఋషి తపఃఫలంతో వాన కురిపించాడు.
   2. రాణులు అంతఃపురంలో ఉండేవారు.

✣ ✣ ✣

@KTBS NOT TO BE REPUBLISHED

పాఠం-26	ధ్వనుల రాగాలు

N2L7A8

అటక మీద ఎలుక పిల్ల కిచ్....కిచ్....కిచ్....

ఆకు చాటు రామ చిలక రాం....రాం....రాం....

ఇంటి పైన కోడి పుంజు
కొక్కొరోకో....కొక్కొరోకో....కొక్కొరోకో....

కొలనులోని బాతు క్వాక్....క్వాక్....క్వాక్.... .

@KTBS NOT TO BE REPUBLISHED

ఉట్టి మీద పిల్లి పిల్ల మ్యావ్....మ్యావ్....మ్యావ్....

ఊయలలో బుల్లి పాప క్యార్.... క్యార్..... క్యార్.....

ఎగురుతున్న కోయిలమ్మ కుహూ....కుహూ....కుహూ....

ఏరులో కప్ప పిల్ల బెక....బెక....బెక....

ఐస్ క్రీం బండివాడు ఐస్....ఐస్....ఐస్....

ఒంటె మీద ఎక్కి మనిషి చల్....చల్....చల్....

ఓడ మీద సైరను పొయ్....పొయ్....పొయ్....

ఔటు భలే పేలుతుంది ఢాం....ఢాం....ఢాం....



అభ్యాసాలు

1. కింది పదాలు పలకండి.

అటక కొలను ఉట్టి కోయిల

ధ్వనులు ఏరు సైరను

2. అర్థాలు

ధ్వనులు = శబ్దాలు

కొలను = చెరువు

ఏరు = వాగు

సైరను = కూత

3. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

1. అటక మీద ఏమి ఉంది ?
2. చిలుక ఏమని పలుకుతుంది ?
3. పిల్లి ఏం తాగుతుంది ?
4. ఔటు ఎలా పేలుతుంది ?
5. కోయిల ఎలా పాడుతుంది ?
6. పాప ఎలా ఏడుస్తుంది ?

@KTBS
NOT TO BE REPUBLISHED

4. కింది బొమ్మలు చూసి, వాటి అరుపులు ఖాళీలో నింపండి.

1. ఏరులో ____________

2. ఎగురుతున్న ____________

3.  భలే పేలుతుంది ____________

4. మీద ఎక్కిన మనిషి ____________

5. మీద సైరను ____________

©KTBS
NOT TO BE REPUBLISHED

5. గళ్ళలోని అక్షరాల ఆధారంగా పదాలు రాయండి.

పి	పా	ల	కం
గో	రై	ట	కు
తో	మె	కీ	లు
గో	డ	ను	మూ

1. ____________
2. ____________
3. ____________
4. ____________
5. ____________

౬. కింది బొమ్మలు చూసి, వాక్యాలు రాయండి.

1. నీటిలో  ఈదును.

____

2. మాటలు విందాం.

____

3. బోనులో ఉంది.

____

4. గదికి వేసి ఉంది.

____

5. చిలక తింటున్నది.

____

@KTBS NOT TO BE REPUBLISHED

6. రవి ఊదాడు.

____

7. అందంగా ఉంటుంది.

____

8. దేవుడికి కొడతారు.

____

9. వానకు కావాలి.

____

10. గింజలు తింటుంది.

____

@KTBS NOT TO BE REPUBLISHED

7. జతపరచండి.

‘అ’	‘ఆ’
1. కుక్క	కిచ..కిచ..
2. ఆవు	మే..మే..
3. మేక	భౌ..భౌ..
4. కోతి	అంబా..అంబా..

౮. కింది చిత్రాలు చూసి, వాక్యాలు రాయండి.

©KTBS
NOT TO BE REPUBLISHED

ఉదా: 1. కాకి, మేక ఆటలు ఆడాయి

2. ______________________________

3. ______________________________

4. ______________________________

5. ______________________________

౨. చుక్కలు కలిపి రంగులు వేయండి.



@KTBS NOT TO BE REPUBLISHED

✤ ✤ ✤

పాఠం-27	పక్షి-పాము

ఒక చెట్టుపై పక్షుల జంట ఉండేది. మగపక్షి ఆహారం కోసం బయటకు వెళ్ళి ఆహారం తిని ఆడపక్షికి కూడా తెచ్చేది. ఆడపక్షి గూటిలోనే గుడ్లకు కాపలా ఉండేది. ఆ చెట్టుకింద పెద్ద పుట్ట ఉంది. ఆ పుట్టలో పెద్ద పాము ఉండేది. ఆ పాము ఒక రోజు చెట్టు మీద ఉన్న గుడ్లను గమనించింది. ఒక రోజు మగపక్షిలేని సమయం చూసుకొని, పాము ఆడపక్షిని భయపెడుతూ గుడ్లను తినడానికి వచ్చింది. మరుసటిరోజు ఆడపక్షి తన స్నేహితురాలైన నెమలికి తన బాధనంతా వివరించి, సహాయం చేయమని కోరింది. అప్పుడు నెమలి సరేనని ఒక రోజు ఆడపక్షికి బదులుగా గుడ్లకు కాపలా కూర్చుంది. రోజులాగే పాము ఆశగా గుడ్లను తినడానికి రాగానే, పామును నెమలి చంపివేసింది. దాంతో పాము పీడ విరుగడైనందుకు పక్షులు నెమలికి కృతజ్ఞతలు తెలిపాయి.

©KTBS NOT TO BE REPUBLISHED

నీతి : స్నేహం విలువ ఎంతో గొప్పది.

అభ్యాసాలు

1. కింది ప్రశ్నలకు జవాబులు చెప్పండి.

1. చెట్టుపైన ఉన్న జంట ఏది ?

   ....

2. చెట్టుకింద ఏమి ఉంది ?

   ....

3. పుట్టలో ఎవరున్నారు ?

   ....

4. ఆడపక్షి స్నేహితురాలెవరు ?

   ....

5. పాముని నెమలి ఏం చేసింది ?

   ....

@KTBS
NOT TO BE REPUBLISHED

2. కింది వాటికి అవును/కాదు చెప్పండి.

1. మగపక్షి గూడులోనే గుడ్లకు కాపలా ఉండేది.
2. పాము గుడ్లను తినడానికి వచ్చింది.
3. నెమలిని పాము చంపివేసింది.
4. పక్షులు నెమలికి కృతజ్ఞతలు తెలిపాయి.

3. కింది ఖాళీలు నింపండి.

1. పాము చెట్టు మీద ఉన్న __________ను గమనించింది.
2. పాము __________ పక్షిని భయపెట్టింది
3. పామును __________ చంపివేసింది.

4. కింది పక్షుల పేర్లను చెప్పండి.

5. సరైన అక్షరంతో ఖాళీలు నింపండి.

ప ___ (గి, క్షి) చె ___ (డ్డు, ట్టు)

బా ___ (ద, ధ) పె ___ (ద్ద, డ్డ)

6. సరైన బొమ్మను గుర్తించి; దాని పేరు రాయండి.

నాకు రెక్కలు ఉన్నాయి.
నేను ఎగుర గలను.
తేనె తాగుతాను.
నేను ఒక పక్షి
నాకు పచ్చటి శరీరం కలదు
ఎర్రటి ముక్కు కలదు.

7. పక్షుల అరుపులు జతపరచండి.

1. కాకి	కొక్కొరోకో కొక్కొరోకో
2. కోడిపుంజు	కూహూ కూహూ
3. కోయిల	కావ్‌-కావ్‌

@KTBS NOT TO BE REPUBLISHED

౮. కింది చిత్రానికి రంగు వేయండి.

౯. ఉపాధ్యాయులకు సూచనలు

- నీతికథలను చెప్పండి.
- పక్షుల అరుపులు పరిచయం చేయండి. పిల్లల చేత పలికించండి.

✤ ✤ ✤

E5X7W9

అ

అటక

అడుగు

అరటి

అర

అరక

అరచేయి

అల

అలమర

అవ్వ

ఆ

ఆకతాయి

ఆకాశం

ఆకు

ఆట

ఆనాడు

ఆమడ

ఆరు

ఆరోగ్యం

ఆవకాయ

ఆవరణం

ఆవాలు

ఆవు

ఆశ

ఆహారం

ఇ

ఇటుక

ఇది

ఇనుము

ఇల

ఇసుక

ఇంధనం

ఇల్లు

ఈ

ఈక

ఈగ

ఈత

ఈల

ఉ

ఉగాది

ఉడుత

ఉపాయం

ఉమ

ఉయ్యాల

ఉరుము

ఉలవ

ఉసిరి

ఉంగరం

ఊ

ఊక

ఊగు

ఊట

ఊడ

ఊపిరి

ఊయల

ఊరగాయ

ఊరు

ఋ

ఋజువు

ఋతువు

ఋణం

ఋషి

ఎ

ఎకరం

ఎగర వేయడం

ఎడారి

ఎర్ర

@KTBS
NOT TO BE REPUBLISHED

ఎలుక
ఎలుగుబంటి

ఏ

ఏటవాలు
ఏడుగురు
ఏతం
ఏనుగు
ఏలూరు
ఏర్పాటు

ఐ

ఐన
ఐకమత్యం
ఐక్యత
ఐరావతం
ఐలవరం

ఒ

ఒకడు
ఒడి
ఒడ్డాణం
ఒప్పుల కుప్ప
ఒంటె

ఓ

ఓం
ఓటమి
ఓటు
ఓడ
ఓరచూపు
ఓర్పు

ఔ

ఔచిత్యం
ఔటు
ఔధార్యం
ఔను
ఔనౌను
ఔపచారం
ఔర
ఔర ఔర

అం

అంకుశం
అంగడి
అంగీకారం
అంజలి
అందం
అందరు
అంబ
అంబలి

క

కడవ
కమల
కమలం
కలం
కలకల
కాకి
కాపలా
కాలు
కిటకి
కుమార్తె
కుండ
కృతజ్ఞత
కొమ్మ
కోడి
కోమల
కౌరవులు
కండబలం
కందిరీగ

ఖ

ఖగం
ఖడ్గం

NOT TO BE REPUBLISHED
© KTBS

ఖనిజం
ఖరం
ఖలుడు
ఖండాలు
ఖండించు

గ

గజ్జెలు
గడియారం
గడ్డిమోపు
గణతంత్రం
గణితం
గరళం
గాధ
గానం
గిరగిర
గిలక
గీతం
గుడి
గెలుపు
గౌరి

ఘ

ఘటన
ఘటం
ఘనత
ఘనుడు
ఘనం
ఘుల్లు
ఘుల్లు ఘుల్లున

చ

చదరంగం
చదువు
చమురు
చలి
చక్రం
చాకు
చిలుక
చివరి
చీమ
చీర
చెట్టు
చేప
చందనం
చందమామ

ఛ

ఛత్రం
ఛత్రపతి
ఛదము
ఛలము
ఛందస్సు

జ

జడ
జత
జనపతి
జలగ
జలచరం
జలజ
జాతర
జాతీయం
జామపండు
జిలకర
జువ్వి
జంట
జంతువులు

ఝ

ఝరం
ఝషం
ఝంకారం
ఝండా

ట

టక్కరి
టమాట
టపటప

© KTBS NOT TO BE REPUBLISHED

టపాకాయ
టముకు
టంకం

డ
డప్పు
డబడబ
డబ్బు
డమరుకం

ఢ
ఢక్కు
ఢమఢమ
ఢంకా

త
తడక
తల
తలుపు
తళతళ
తాటిపండు
తియ్యన
తీగ
తోడేలు
తండ్రి

ద
దమయంతి
దయ
దవడ
దసరా
దారి
దిక్కు
దుర్మార్గుడు
దుర్యోధనుడు
ద్రోణాచార్యుడు
దండం
దంతం

ధ
ధనం
ధనికుడు
ధనువు
ధర
ధరణి
ధర్మరాజు
ధృతరాష్ట్రుడు
ధ్వని

న
నక్క
నగ
నగరం
నడక
నలక
నీరు
నెమలి
నౌక
నంది

ప
పచ్చన
పడక
పడవ
పని
పనివాడు
పరుగు
పలుకు
పాప
పాము
పాఠశాల
పుట్ట
పంచాంగం
పంచె
ప్రధానం
ప్రధానోపాధ్యాయులు

@KTBS NOT TO BE REPUBLISHED

ప్రారంభం

ఫ

ఫకీరు
ఫణి
ఫణిదరుడు
ఫలం
ఫలకం
ఫలితం

బ

బడి
బరువు
బల్లి
బాతు
బువ్వ
బంగారం
బంతి
బంతిపూలు
బండి

భ

భక్తి
భగభగ
భజన
భటుడు
భయం
భవాని
భారతి
భైరవుడు

మ

మకరం
మనిషి
మమత
మర్రి చెట్టు
మాయ
మిఠాయి
మీరాబాయి
ముక్కు
ముగ్గు
మేఘం
మేయు
మంచి
మందారం
మందిరం

య

యముడు
యంత్రం
యజ్ఞం

ర

రతనాలు
రబస
రమ
రాజకుమారుడు
రాయి
రివ్వు
రెక్కలు
రంగం
రంపం

ల

లత
లవణం
లవంగం
లక్షణం
లంక

వ

వడ
వరి
వల
వాన
విషయం

@KTBS NOT TO BE REPUBLISHED

విహారం
వీరుడు
వెదకు
వెన్న
వేయి
వంకాయ
వంతెన
వందేమాతరం

శ

శతకం
శనగం
శరం
శరీరం
శంఖం

ష

షరతు
షరాయి

స

సగం
సన్నాయి
సభ
సమరం
సరం
సహాయం
సింహం
సంత
సంబరం
స్నేహం

హ

హరి
హరిత
హలం
హంస

క్ష

క్షవరం

©KTBS
NOT TO BE REPUBLISHED